# నేను - నా బడి

## యం.కె. సుహాసిని (అరుణ)

నా పేరు యం.కె.సుహాసిని(అరుణ) తండ్రి : వి.వి.చౌదరి, మన బడి "వజ్రోత్సవం" జరుపుకుంటున్న సందర్భంగా నా శుభాభినందనలు. అలాగే ఈ వజ్రోత్సవము జరుపుటకు సంకల్పించిన నా సీనియర్స్ అందరికి ధన్యవాదములు.

మాది చిన్న పల్లెటూరు అయినా బడి ఉండాలని ఉద్దేశ్యంతో ఊరిపెద్దలందరూ కలిసి యస్.వి.యస్.ఓ.హెచ్.స్కూల్‌ను స్థాపించారు. వారందరికి నా నమస్కారములు.

బడి ఉండటంవలన ఊరిలో ఉన్న ప్రతి ఒక్కరు చదువుకోవడానికి వీలు కలిగింది. మా నాన్న గారు వి.వి. చౌదరిగారు కరస్పాండెంట్‌గా చాలా సంవత్సరాలు ఉన్నారు. ఉపాధ్యాయులందరికి నా సమస్కారములు. వారు నేర్పిన విద్య వలననే మనము విద్యతో పాటు మంచి నడవడికను నేర్చుకోగలిగాము.

ఉపాధ్యాయులందరికి నా నమస్కారములు. వారు నేర్పిన విద్యవలననే మనము విద్యతోపాటు మంచి నడవడికను నేర్చుకోగలిగాము. అలాగే ఆటలు కూడా చక్కగా ఆడుకునేవారము. నేను నా ఫ్రెండ్ పి.సి.లక్ష్మి టెన్నికాయిట్ ఆడేవారము. జిల్లా పోటీలలో కూడా పాల్గొనేవారము. ఎంతయినా చిన్నప్పటి మన బడి రోజులను మరిచిపోలేము కదా మరల ఆ రోజులు వస్తే బాగుండును అనిపిస్తుంది. మీకందరికి కూడా అలాగే అనిపిస్తుంది కదా. మరొక్కసారి "వజ్రోత్సవము" సందర్భంగా అభినందనలు.

**మీ.. యం.కె. సుహాసిని(అరుణ)**